ప్రజాశక్తి

శుక్రవారం 26 మే 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

గాలుల బీభత్సం-విద్యుత్‌కు అంతరాయం



పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెంలో కూలిన కోళ్ల షెడ్డు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గురువారం మధ్యాహ్నం భారీగా ఈదురు గాలులు సంభవించి ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో అల్లాడిన ప్రజలకు వర్షం రావడంతో చల్లటి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. ఈదురు గాలులకు రెండు జిల్లాల పరిధిలో విద్యుత్ స్తంభాలు, భారీ చెట్లు నేలకొరిగాయి. వివిధ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచింది. గుంటూరు జిల్లాలో ఈదురు గాలులకు పలుచోట్ల స్తంభాలు పడిపోయినట్టు అధికారులు తెలిపారు.

గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో ఆరు గంటలపాటు విద్యుత్ సరఫరా అంతరాయం కలగడంతో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. నల్లచెరువు, పాత గుంటూరు, సీతానగరం, మణిపురం రోడ్డు, గుంటూరు ప్రభుత్వ వైద్య శాల, కొత్తపేట, ఆర్‌టిసి కాలనీ, బొంగరాల బీడు, ఆర్‌టిసి బస్టాండ్ పరిసర ప్రాంతాలు, పొత్తూరు వారితోట, గుంటూరు వారితోట, ఆర్‌టిసి కాలనీ, షాపు ఎంప్లాయీస్ కాలనీలో చెట్లు, స్తంభాలు పడిపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిచింది. గుంటూరు వన్‌టౌన్ పరిధిలో 33 కెవి లైన్లకు సంబంధించి మూడు స్తంభాలు పడిపోయాయని అధికారులు తెలిపారు. ఇందువల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. చెట్లు పడిపోవడం వల్ల ఉద్యాన పంటలకు చెందిన కాయలు నేలరాలాయి.

వర్షంతో తెప్పరిల్లిన ప్రజానికం

వినుకొండలో గాలి దుమారంతో వడగళ్ల వాన కురిసింది. చెట్లు పడిపోవడంతో అద్దంకి వినుకొండ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వర్షంతో ఈదురు గాలుల ధాటికి సత్తెనపల్లి, నర్సారావుపేట రోడ్డు వెంబడి ఉన్న భారీ వక్షాలు నెలకొరిగాయి. రేకుల ఇళ్లపై కప్పులు లేచిపోయాయి. కరెంట్ స్తంభాలు విరిగిపడి విద్యుత్



గుంటూరులోని షాప్ ఎంప్లాయీస్ కాలనీలో చెట్టుపై కూలిన విద్యుత్ స్తంభం

సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బెల్లంకొండ నుండి వెంకటాయపాలెం దారిలో మాచాయపాలెం వద్ద చెట్టు విరిగిపోవడం వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. చంద్రాజుపాలెంలో దాసరి లక్ష్మీ పద్మారావు, వెంకట్రావమ్మ నిర్మించుకున్న కోళ్ల షెడ్డుపై చెట్టు ఇరిగిపడి వందలాది కోళ్లు చనిపోయాయి. నకరికల్లు మండలం గుండ్లపల్లిలో పిడుగుపడి కొబ్బరిచెట్టు దగ్ధమైంది.

సిద్ధమైన సభాప్రాంగణం



సిఎం సభకు భారీగా జనసమీకరణ

- 1500 బస్సులలో ప్రజల తరలింపు - ట్రాఫిక్ మళ్లింపు
- భారీ భద్రతా ఏర్పాట్లు -ఐదుగురు ఐపిఎస్ అధికారుల పర్యవేక్షణ
- నేడు వెంకటపాలెంలో ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/ తుళ్లూరు

తుళ్లూరు మండలం వెంకటపాలెంలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సందర్భంగా భారీగా జనసమీకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజధాని రైతుల నుంచి నిరసనలేమీ వ్యక్తం కాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. గుంటూరు రేంజి నుంచి వివిధ జిల్లాల పోలీసులు, అధికారులతో పాటు విజయవాడకు చెందిన సీనియర్ ఐపిఎస్ అధికారులను రప్పిస్తున్నారు. గుంటూరు రేంజి ఐజి పాల్‌రాజ్ పర్యవేక్షణలో పల్నాడు, గుంటూరు ఎస్‌పిలతో పాటు విజయవాడ నుంచి డిసిపిలు రవీంద్రబాబు, విశాల్ గున్నీ తదితరులను రప్పించారు. దాదాపు 4వేల మంది పోలీసులను బందోబస్తుకు వినియోగిస్తున్నారు.

జనసమీకరణకు గుంటూరు జిల్లా నుంచి 600 ప్రైవేటు బస్సులు, 300 ఆర్‌టిసి బస్సులను వినియోగించనున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుంచి ప్రైవేటు, ఆర్‌టిసి బస్సులు కలిపి మరో 600 బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలను భారీగా సమకూర్చడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గుంటూరు, ప్రకాశం, పల్నాడు, నల్గొండ, ఎన్‌టిఆర్, కృష్ణా జిల్లాల పరిధిలో వాహనాల రాకపోకలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తున్నారు. సిఎం సభలో నిరసనలు వ్యక్తం కాకుండా పోలీసు అధికారులు, నిఘా విభాగం గ్రామాల్లో ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాకు సన్నాహాలు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి కరకట్ట 2లో



విజయోత్సవ ర్యాలీలో ఎంపి సురేష్, కత్తెర సురేష్ కుమార్, వైసిపి శ్రేణులు

రాధానిలో వైసిపి విజయోత్సవ ర్యాలీ



నాదెండ్ల మండలం సాతులూరులో కూలీలతో మాట్లాడుతున్న లక్ష్మీశ్వరరెడ్డి

ఉపాధి హామీని పరిరక్షించుకుందాం

29న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరండి : వ్యకాస



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎస్ చెంగయ్య

ఇక్కడే ఉంటాం.. పట్టాలివ్వండి..

మంగళగిరి 4వ వార్డు కొండ ప్రాంత ప్రజలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం 4వ వార్డులోని ఎస్టీ కాలనీలో కొండ ప్రాంతంలో నివసిస్తున్న పేదలను ఇక్కడ నుంచి తొలగించి, రాజధాని ప్రాంతంలో స్థలాలిస్తామనే ప్రభుత్వ మాటలను నమ్మలేమని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గురువారం రాత్రి ఆ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా పలువురు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ఇళ్లేసుకుని జీవిస్తున్నామని, ఇప్పుడు ఉన్నఫళంగా మరోప్రాంతానికి వెళ్లాలంటే లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చెప్పారు. తమ వద్ద అంత ఆర్థిక స్తోమత లేదని చెప్పారు. విజయవాడ పరిసరాల్లోని కొండ ప్రాంతాల్లో అనేక మంది నివాసం ఉంటున్నారని, అక్కడ లేని ఇబ్బంది 2లో



సినీ,రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో వై వి ఆంజనేయులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

నాటికి నేటికీ సినీ,రాజకీయ రంగాలలో యుగ పురుషుడుగా మిగిలారని సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చాగంటివారిపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో సరికొత్త అధ్యాయం సష్టించి ఆంధ్రుల ఆరాధ్యదైవంగా నిలిచారన్నారు.రాష్ట్ర భవిష్యత్ కు దిశా దశలను నిర్ణయించే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసేవరకు విశ్రమించవద్దని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బి. నాగేశ్వరరావు,రావిపాటి దేవేంద్రరావు,మాజీ ఎంపిపి పి. నాగేశ్వరరావు,సర్పంచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి

పాతమంగళగిరి పొట్లాబత్తుని వెంకటేశ్వరరావు కళానిలయంలో గురువారం రాత్రి మంగళగిరి సాహితీకళావేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. మంగళగిరి ప్రాంతానికే చెందిన వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సినీదర్శకుడు ప్రెగడ రవీంద్రనాథ్ హాజరయ్యారు.

13 నుండి రాష్ట్ర స్థాయి రైతు సమ్మేళనం

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావు పేటలో వచ్చే నెల 13 నుండి 15 వరకు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక అవ్వారు భావన్నారాయణ భవన్ లో ఎపి రైతు సమ్మేళనం కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతాంగం పండించిన ఉత్ప త్తులకు మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల పరం కాకుండా ఐక్య ఉద్యమాలతో తిప్పి కొట్టాలన్నారు. ప్రకతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుతో సహా పెండింగులో ఉన్న అన్ని సాగు, తాగు నీటి పథకాలను పూర్తి చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని, నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని మేజర్ మైనర్ కాలువలకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి, ఆహ్వాన సంఘం కోశాధి కారి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వరికపూడిశెల, హరిశ్చంద్ర పురం నకరికల్లు వద్ద నిర్మించ తలపెట్టిన కష్ణా గోదావరి-పెన్నా అనుసంధాన ప్రాజెక్టును, బొల్లాపల్లి మండలంలో బాలెన్సింగ్ రిజర్వాయర్ తక్షణమే నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది సిహెచ్ ప్రతాప్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, పల్నాడు జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో భారీ వర్షం

వినుకొండలో వడగళ్ల వర్షం - బెల్లంకొండలో కోళ్లఫారం కూలి రూ.1.5లక్షలు నష్టం

గుంటూరు. పల్నాడు జిల్లాలో గురువారం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. పలు చోట్ల చెట్లు కూలి పోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ పట్టణంలో గురువారం సాయంత్రం వడగళ్ల వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమై డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. ఈదురు గాలులకు రోడ్లపై కుర్చీలు రేకులు కోట్టుకుపోయాయి. ఎనుగుపాలెం రోడ్డులోని రావిచెట్టు, హస్తనాయుపాలెం గ్రామ సమీపంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు విరిగి రోడ్డుకు అడ్డుగా పడ్డాయి. వీరితో అద్దంకి వినుకొండ రహదారిలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.



వినుకొండలో

ప్రజాశక్తి-ముప్పాళ్ల : మండలంలో గాలి, వాన భీభత్సం సష్టించాయి. ఈదురుగాలుతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షంతో ఈదురు గాలుల ధాటికి సత్తైనపల్లి, నర్సారావుపేట రోడ్డు వెంబడి ఉన్న భారీ వక్షాలు నెలకొరిగాయి. రేకుల ఇళ్ళ పై కప్పులు లేచిపోయాయి. కరెంట్ స్థంబాలు విరిగిపడ్డాయి. దీనికి తోడు విద్యుత్ నిలిపివేయడంతో జన జీవనం స్తంభించింది.

ప్రజాశక్తి-బెల్లంకొండ : మండలంలో ఉరుములు, వడగండ్లు, ఈదురు గాలులతో భారీ వర్షానికి మండలంలో పలుచోట్ల చెట్లు విరిగిపోయాయి. బెల్లంకొండ నుండి వెంకటాయపాలెం దారిలో మాచాయపాలెం గ్రామం వద్ద చెట్టు విరిగిపోవడం వలన ట్రాఫిక్ కి తీవ్రతరాయం కలిగింది. చంద్రాజుపాలెం గ్రామంలో దాసరి లక్ష్మీ పద్మారావు వెంకట్రావమ్మ నిర్మించుకున్న కోళ్ల షెడ్డు పై చెట్టు విరిగిపడటం వలన సుమారుగా లక్ష యాభై వేలు నష్టపోయామని షెడ్ లో



బెల్లంకొండలో



ముప్పాళ్లలో పడిపోయిన విద్యుత్ స్తంభాలు, వృక్షాలు



ఉన్న కోళ్లు మరణించాయని, సామానులు పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

ప్రజాశక్తి-నకరికల్లు : నకరికల్లు మండలంలో ఉరుములు మెరుపులతో వాన బీభత్సం సష్టించింది. ఎండలకు అల్లాడిపోయిన ప్రజలు సుమారు 40 నిమిషాలు కురిసిన వానను ప్రజలు సేద తీరారు. గుండ్లపల్లి గ్రామంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో చెట్టు కాలిపోయింది. ఎవరికి ఎటువంటి నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

ప్రతి ఐదు సచివాలయాలకు ఒక ఆధార్ కేంద్రం

ప్రజాశక్తి-నరసరావుపేట

పదేళ్ల నుండి అప్‌డేట్ చేయించుకోని ఆధార్ కార్డులను తప్పనిసరిగా అప్‌డేట్ చేయించుకోవాల్సిన నేపథ్యంలో ప్రతి 5 సచివాలయాలకు ఒక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 538 సచివాలయాలకుగాను 107 సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా నాలుగో విడతగా 45 కేంద్రాలకు ఆధార్ కిట్‌లను సిబ్బందికి కలెక్టరేట్‌లో గురువారం అందించారు. తొలి విడతలో 18, రెండో విడతలో 29, మూడో విడతలో 15 కేంద్రాలకు గతంలో అందించామన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కేంద్రాల్లో వివరాలను నమోదు చేసి కార్డులు అందిస్తామని చెప్పారు. పదేళ్ల కిందట ఆధార్ కార్డులు పొందినవారు వాటిని తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. లేకుంటే అవి రద్దయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, ఆధార్ కేంద్రాల నిర్వహణ కో-ఆర్డినేటర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందికి కిట్లు అందిస్తున్న పల్నాడు కలెక్టర్ ఎల్.శివశంకర్

రాజధానిలో వైసిపి విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలో వైసిపి ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తాళ్లాయపాలెం జంక్షన్ దగ్గర ఉన్న మూడు రాజధానుల శిబిరం నుంచి వెంకటపాలెంలో జరిగే సిఎం సభ వరకు సాగిన ర్యాలీలో ఎంపి నందిగం సురేష్, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాదిగాని గురు నాథం పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి ఆల యం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడూ పేదల మేలు కోరలేదన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు పేదలు సమాధి కడతారని హెచ్చరించారు. సెంటు స్థలం పంపిణీపై పేదలను అవమానపరిచేలా మాట్లాడిన మాటలను చంద్రబాబు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం చేసిన ఉద్యమం విజయవంతమైందని చెప్పారు. ఐనవోలులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటాలకు వైసిపి శ్రేణులు పాలాభిషేకం చేశారు.

సిఎం సభకు భారీగా జనసమీకరణ

(మొదటి పేజీ తరువాయి)

గుండా కొత్తగా నిర్మించిన రోడ్డు మీదుగా సభాస్థలికి చేరుకుంటారు. వెంకటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి ఎదురుగా సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సుమారు 20 ఎకరాల్లో సభ ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఆర్ అండ్ బి, పోలీసు తదితర శాఖలు సభా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సభా వేదికకు కుడి వైపు విఐపిలకు ప్రత్యేక గ్యాలరీలను కేటాయించారు. మొత్తం 46 గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సభకు వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా సుమారు లక్ష వాటర్ పాకెట్‌లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. సభతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య, పంచాయతీ కార్మికుల సేవలను వినియోగించు కుంటున్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే మార్గాల్లో పిచ్చి చెట్లను తొలగించారు. సభకు దారితీసే మార్గాల్లో పోలీసులు తనిఖీలు చేశారు. కృష్ణా కరకట్ట రోడ్డు మార్గంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

రాజధాని రైతుల ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. సభకు లక్ష మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నారు. సభకు రావాలని డ్వాక్రా మహిళలను యానిమేటర్లు ఫోన్ చేసి చెబుతున్నారు. టిడ్కో గృహ లబ్ధిదారులు సభకు రావాలని గ్రామాల్లో మైక్ ప్రచారం చేశారు. ఇదిలా ఉండగా రాజధాని రైతులు దీక్షా శిబిరాలలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నల్ల బెలూన్లు ఎగురవేసి నిర్ణయించినట్లు ప్రచారమైంది. శిబిరాల వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించే అవకాశం భావిస్తున్నారు.

మంత్రుల పరిశీలన..

సభా ఏర్పాట్లను మంత్రులు ఆదిమూలపు సురేష్, జోగి రమేష్, విడదల రజనీ, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు తలసిల రఘురామ్, ఎల్.అప్పిరెడ్డి, ఎంపి నందిగం సురేష్, నాయకులు డొక్కా మాణిక్య వరప్రసాద్, మందపాటి శేషగిరిరావు, కత్తెర సురేష్ కుమార్, కలెక్టరు వేణుగోపాలరెడ్డి, సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు.

ఇక్కడే ఉంటాం.. పట్టాలివ్వండి..

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడెందుకని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడున్న తమ ఇళ్లకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సిఎం సభకు తాము వెళ్లబోమని స్పష్టం చేశారు. తమ సమస్యపై తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేస్తామని ప్రకటించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలను ఇక్కడి నుంచి తరలించడానికి ప్రభుత్వం పూనుకుందని, వీరికి తాము అండగా ఉంటామని చెప్పారు. వీరి ఇళ్లకు ప్రభుత్వం పట్టాలిచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రీసర్వేతో వివాదాలు లేని భూ పట్టాలు

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థిరాస్తుల క్రమబద్ధీకరణకు రీసర్వే దోహదం చేస్తుందని 75 తాళ్లూరు ఎత్తిపోతల పథకం చైర్మన్ గుత్తికొండ అంజిరెడ్డి అన్నారు. తుళ్లూరులో చేపట్టిన రీసర్వేను గురువారం ఆయన పరిశీలించారు. పూర్వీకులు నుండి వారసత్వంగా సంక్రమించిన భూములకు వివాదాలేమీ లేకుండా పూర్తి హక్కులు పొందడానికి రీసర్వే దోహదం చేస్తుందన్నారు.

విద్యుత్ బకాయిల చెల్లింపునకు వితరణ

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని చందవరంలో చర్చికి విద్యుత్ బిల్లుల బకాయిల నిమిత్తం రూ.1.29 లక్షలను జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా గురువారం అందించారు. కార్య క్రమంలో మాజీ ఎంపిపి కె.వీరారెడ్డి, 15వ వార్డు సభ్యులు జె. సుబ్బారావు, ఇ.కోటయ్యు స్వామి, కె.ఆంజనేయులు, బివి రెడ్డి పాల్గొన్నారు.

తుది ఘట్టానికి పెద్దకోనేరు మరమ్మతు పనులు

ప్రజాశక్తి-మంగళగిరి

ఎండ తీవ్రత వడగాల్పుల ప్రభావం వల్ల ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు మాత్రమే పెద్ద కోనేరు మరమ్మతు పనులను చేస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి (ఆర్కే) తెలిపారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పుష్కరిణిగా పిలవబడే పెద్ద కోనేరు పూడిక తీత,అభివృద్ధి పనులను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, కోనేరు మరమ్మతు పనుల నిమిత్తం మద్రాసు నుంచి ప్రత్యేక యంత్రాన్ని రప్పించి పనులు జరిపిస్తున్నామని తెలిపారు. ఇన్ని రోజులు శ్రమించినప్ప టికీ లోతు భాగాన్ని అంచనా వేయలేక పోతున్నామని, అయితే వైశాల్యం తగ్గుతుందని అన్నారు. కోనేరు పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయని అన్నారు.

నూరు శాతం భాగవతుల వారి వీధి రహదారిని విస్తరిస్తాం

న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూ చట్టానికి లోబడి నగరంలోని భాగవతుల వారి వీధి రహదారిని విస్తరించే ప్రక్రియను ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆర్కే స్పష్టం చేశారు. రాజధానికి తగినట్లుగా మంగళగిరి అభివృద్ధి చెందకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రజలు తాము కొనుగోలు చేసిన కారును తమ ఇంటి వరకు తీసుకువెళ్లలేని పరిస్థితుల్లో మంగళగిరిలో రోడ్ల విస్తరణ చేయాలని కోరుకుంటున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల



కోనేరు పూడిక తీత,అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే

పంపిణీ పూర్తయిన తర్వాత భాగవతుల వారి వీధి విస్తరణ ప్రారంభిస్తామని తెలిపారు. ప్రగడ కోటయ్య పేరిట నిర్మాణం జరుగుతున్న చేనేత భవన్‌ను జాతీయ చేనేత దినోత్సవం నాడు ప్రారంభిస్తామని అన్నారు.

15 రోజుల్లో స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభిస్తాం

స్విమ్మింగ్ పూల్, స్కేటింగ్ రింక్ లను మరో 15 రోజుల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేపల్లె ప్రాంతానికి చెందిన షంషేర్ ఖాన్ అనే వ్యక్తి 1956లో ఆస్ట్రేలియా ఒలింపిక్స్ లో ఈత పోటీల్లో ఐదవ స్థానంలో నిలిచినట్లు చరిత్ర ద్వారా స్పష్టమవుతుందని అన్నారు.

2017లో రేపల్లెలోని తన స్వగృహం వద్ద అత్యంత దయనీయమైన పేదరికంలో చనిపోయారని అన్నారు. ఈ నేపథ్యంలో స్విమ్మింగ్ పూల్ కు సంషేర్ ఖాన్ పేరు నామకరణం చేయాలని నిర్ణ యించినట్లు తెలిపారు. ప్రక్కనే నిర్మితమవు తున్న పవర్ లిఫ్టింగ్ అకాడమీకి ఇటీవల మరణించిన పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి పుల్లేశ్వర రావు పేరును నామకరణం చేయ నున్నట్లు చెప్పారు.

28న పెరియార్ సమకాలీనతపై సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

పల్నాడు జిల్లా, నర్సరావుపేటలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఈనెల 28న పెరియార్-సమకాలీనత అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు బిఆర్ అంబేద్కర్-జాషువా- పూలే- పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహానాడును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఈ నెల 27, 28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే టిడిపి మహానాడును జయప్రదం చేయాలని పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు కోరారు. గురువారం రాత్రి స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. అనంతరం టిడిపిలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ కె.మహాలక్ష్మి, ట్రస్టు బోర్డు చైర్మన్ కుమారి, వజ్ర బాబులను సత్కరించారు. సమావేశంలో మాజీ కౌన్సి లర్లు చిన్నా, సుందరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి-తాడేపల్లి

వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం తాడేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకా రావు మాట్లాడుతూ వేణు గోపాలరెడ్డి మరింత ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం కేక్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.దుర్గారావు, ఎం.ప్రకాష్, సయ్యద్ రసూల్, ఎస్.పార్వతి, రుక్మాంగరెడ్డి, మాజీ ఎంపి టిసి పెదగాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించండి


ప్రజాశక్తి-తాడేపల్లి

రోళ్లు పగిలే ఎండలు రోహిణికార్తె వచ్చేసిందని... ఈ కాలంలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కెవి కిరణ్‌కుమార్ తెలిపారు. వీలైనంత వరకు సాయంత్రం పూట బయటకు వెళ్లడం మంచిదని ఆయన చెప్పారు. ఈదురుగాలులకు ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ముఖ్యంగా 50 సంవత్సరాలు పైబడిన వారు బయటకు రాకుండా ఉండటమే మంచిదన్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, నీరసం, కళ్లు తిరగడం లాంటి లక్షణాలు ఉంటే వడదెబ్బ తగిలినట్టుగా భావించాలన్నారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ, ఒఆర్‌ఎస్ నీళ్లు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే తగిన విశ్రాంతి అవసరమని చెప్పారు. చిన్నపిల్లలను బయటకు వెళ్లనీయకుండా ఉండటమే మంచిదన్నారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరి బయటకు రావాల్సి వస్తే గొడుగు, మంచినీరు వెంట తీసుకెళ్లాలన్నారు.

జనసేన జెండా దిమ్మ ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

జనసేన పార్టీ జెండా దిమ్మను గుర్తు తెలియని వ్యక్తులు మళ్లీ ధ్వంసం చేసిన సంఘటన సత్తెనపల్లి పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగింది. దీనిపై జనసేన నాయకులు తీవ్రంగా స్పందించారు.ఈ మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొమ్మిశెట్టి సాంబశివరావు, ఏడవ వార్డు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం జనసేన నాయకులుగా ఉన్న కొమ్మిశెట్టి సాంబశివరావు 2007లో లోక్‌సత్తా పార్టీ నాయకులుగా ఉండగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద లోక్ సత్తా జండా దిమ్మను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆ పార్టీ ప్రభావం అంతంత మాత్రంగా ఉండడంతో సాంబశివరావు జనసేనలో చేరారు. ఆ తర్వాత 2021 ఫిబ్రవరిలో ఆ జెండా దిమ్మను రీ మోడలింగ్ చేయించి జనసేన జెండా గద్దెగా రూపాంతరం చేయించి జెండాను ఎగురవేసేందుకు సిద్ధం చేశారు. అయితే, అప్పుడు కూడా ఒక రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆ జెండా దిమ్మను పాక్షికంగా ధ్వంసం చేశారు. అది అంతటి తో ఆగిపోయింది. మళ్ళీ ఇప్పుడు దిమ్మను మళ్లీ రీ మోడలింగ్ చేయించి జనసేన జెండాను



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న జనసేన నాయకులు సాంబశివరావు తదితరులు

ఆదివారం ఎగురవేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి మళ్లీ గుర్తు తెలియని దుండగులు ఆ జెండా దిమ్మను పూర్తిగా ధ్వంసం చేశారు. దీనిపై నియోజకవర్గ నాయకులు సాంబశివరావు తీవ్రంగా స్పందించారు. దుండగులు ఎంతటి వారైనా సరే సిసి ఫుటేజ్‌లలో గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ మేరకు సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల నాగేశ్వరరావు, సిరిగిరి పవన్ కుమార్, బత్తుల కేశవ, నామాల పుష్పలత పాల్గొన్నారు. ఈ ఘటనపై నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు బుర్ర వెంకట అప్పారావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.

వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని పలు గ్రామాలలో ఖాళీగా ఉన్న వాలంటీర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో ముప్పవరపు శోభారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పేరేచర్ల-4 సచివాలయ పరిధిలో -1, విసదల సచివాలయ పరిధిలో-1 వాలంటీర్ల ఖాళీలకు అర్హత ఉన్న అభ్య ర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్య ర్థులు 10వ తరగతి పాస్ అయి ఉండాలని, ప్రజా ఎలా సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈనెల 25వ తారీకు నుంచి 28వ తారీకు లోపు దరఖాస్తులు స్వీకరణ ఆన్లైన్లో అప్లై చేయాలని తెలిపారు. 29వ తారీకు దర ఖాస్తులు పరిశీలన, 30వ తారీకు మౌఖిక పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాపు కార్పొ రేషన్ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని కాపు కార్పొరేషన్ కార్యాలయాన్ని ఇటీవల నూతనంగా ఎంపికైన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఇడబ్ల్యూసి అనంతరామయ్య సందర్శించారు. అనంత రామయ్య కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిరావు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ మర్యాద పూర్వ కంగా కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-తాడేపల్లి

స్థానిక ముగ్గురోడ్డులో ముఖ్యమంత్రిజగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రైల్వే, కొండపోరంబోకు స్థలాల్లో నివాస ముంటున్న పేదలకు శుక్రవారం ముఖ్యమంత్రి రాజధానిలో ఇళ్లస్థలాలు, పట్టాలు పంపిణీ చేస్తున్నారని తాడేపల్లి వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎం.ప్రకాష్ తెలిపారు.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
O.S 42/2022

గింజుపల్లి పద్మావతి.. .... వాది.
V/S
బొబ్బల బ్రహ్మయ్య .. వగైరాలు.. ప్రతివాదులు.

To,
D7) కడియాల శ్రీనివాసరావు S/o వెంకట సుబ్బయ్య R/o యల్లమంద గ్రామం, నరసరావుపేట మండలం.
D9) షేక్ సైదాబి w/o నాగూర్ సాహెబ్, R/o యల్లమంద గ్రామం, నరసరావుపేట మండలం.
D10) షేక్. గోళ్లపాటి మస్తాన్ వలి S/o గోళ్లపాటి సైదా, R/o యల్లమంద గ్రామం, నరసరావుపేట మండలం.
D15) బొబ్బల చిన పిచ్చయ్య S/o వెంకటేశ్వర్లు, R/o యల్లమంద గ్రామం, నరసరావుపేట మండలం.

పై నెం.దావాలో వాది మీ పైన దావా దాఖలు చేసి సదరు దావాలో మీకు దావా నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ మీరు దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపర్ నోటీస్ ద్వారా శ్రీ పై కోర్టు వారి ఎదుట ది.14-06-2023 వ తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా కానీ న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావాను తీర్మానించబడును.

ఇట్లు.
కె.సాంబశివరావు,
కె.ఆనంద్ కుమార్,
వాది తరపు న్యాయవాదులు.
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE::GUNTUR
I.A. No:337 /2021 in O.S.No: 45 /2021

Between:
Vema Mrudula ....Petitioner/Plaintiff
And
Nissankararao Ramadevi and Others ....Respondents/Defendants

To,
R-6/D-6: Nissankararao Ankamma Rao Danammarao Naidu@Anil, S/o.Late Rama Rao, R/o.Chaitanya Godavari Bank Road, Etukuru, Guntur Dist.

పై నెంబరు దావాలోని I.A. No:337/2021 పిటీషనులో 6వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:23-06-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:23-06-2023

గల్లా సురేష్,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది
గుంటూరు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా పేరు కొండకావూరి శివరామకృష్ణ, తండ్రి కాంతారావు, నివాసం : పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా. ది. 10-5-2023వ తేదీన నేను నరసరావుపేట నుండి అమరావతి వెళుతుండగా మార్గమధ్యలో సత్తెనపల్లి దాటిన తర్వాత అనగా నందిగామ మరియు గుడిపూడి మధ్యలో నా తాలూకు బ్యాగ్ ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు బ్యాగ్‌నందు భారత ప్రభుత్వం వారు జారీ చేసిన పాస్‌పోర్టు ఫైల్ నెంబర్ విజె2062233680719 మరియు పాస్‌పోర్టు నెం.టి4193084 మరియు ట్రాక్ నెంబర్ పిపి 492055264ఐఎన్ సదరు పాస్‌పోర్టు తేది: 01-07-2019గా ఉండి వున్నది. కావున సదరు పై తెలిపిన పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ లేదా మొబైల్ నెంబర్‌కు సమాచారం ఇవ్వవలసినదిగా కోరడమైనది. అందుకు తగిన పారితోషికం కూడా ఇవ్వబడును.

ఇట్లు
కొండకావూరి శివరామకృష్ణ,
తండ్రి కాంతారావు,
నరసరావుపేట.
సెల్ : 9989868763

NOTICE
IN THE COURT OF THE HON'BLE DISTRICT FAMILY COURT & XII ADDL. DIST. JUDGE::GUNTUR
E.A.No.29/2022 in E.P.No:76/2012 in O.S.No:240/2005

Between:
Gobburi Sambaiah. ....Petitioner/D.H.R
AND
Polisetty Nagendram....Respondent/J.D.R.
To,
Polisetty Nagendram, W/o. Sitaramanjaneyulu, R/o.Door No:3-30-19, Ring Road, Chodaripet, Guntur

పై నెంబరు ఇ.ఎ.లో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారం మీరు ది. 30-6-2023న ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ తరపు అడ్వకేటు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
వాయిదాతేది: 30-6-2023

ఎ.రామ్‌మోహనరావు,
టి.త్రిపురసుందరి,
పిటీషనరు/డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్, గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ 13వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టు, నరసరావుపేట నందు
ఎ.ఎస్.నెం. 32/2019

బిట్వీన్:
పఠాన్ పెద్ద సత్తార్ (డైడ్) వగైరా... అప్పిలెంట్స్
మరియు
పఠాన్ అమీనా బి మరియు 16 ఇతరులు
.... రెస్పాండెంట్లు

టు,
ఆర్-12 : షేక్ ఫతీమూన్, భర్త : సుభాని, జీనియస్ స్కూల్ దగ్గర, ఏ.వి.యం.కాంపౌండ్, వినుకొండ టౌన్.
ఆర్-14: షేక్ గౌసియా ఎలియాస్ ఫమిదా, భర్త : ఈ ఇసాక్ అలియాస్ సత్తారు, డోర్ నెం.11-16/1/3, రామిరెడ్డిపేట ఒకటో గేటు, నరసరావుపేట.
ఆర్-17 : షేక్ ఖాటూన్, భర్త : షరీఫా, కేరాఫ్ షేక్ సుభాని, రిటైర్డ్ ఎ.ఎస్.ఐ., బరంపేట, నరసరావుపేట పోస్ట్.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్సు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారం మీరు ది. 27-6-2023న ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)
వాయిదాతేది: 27-6-2023

దొడ్డా శ్రీనివాసరావు,
శ్రీమతి వల్లంశెట్టి సుజని,
అప్పిలెంట్లు తరపు అడ్వకేట్స్, గుంటూరు.
సెల్ : 98491 20408



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

రైతులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి విత్తనాలు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగాపురంలో రైతు భరోసా కేంద్రాన్ని పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి గురువారం సందర్శించారు. ఎరువులు విక్రయం, నిల్వలను పరిశీలించారు. పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 50 శాతం రాయితీతో అందించారు. కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలని, కార్డులు పొందిన వారికి పంట రుణాలిప్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పత్తి, మిర్చి విత్తనాలను వీలైనంత త్వరగా రైతులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. పిఎం కిసాన్ పొందాలంటే రైతులంతా ఇకెవైసి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ సరిత, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మురళి

యుటిఎఫ్ శిక్షణలోని విద్యార్థులకు వారిధి ఫౌండేషన్ స్టడీ మెటీరియల్

ప్రజాశక్తి - దాచేపల్లి : ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి యుటిఎఫ్ ఉపాధ్యాయులు మస్తాన్‌వలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలో 60 విద్యార్థులకు వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియన్‌ను గురువారం పంపిణీ చేశారు. మెటీరియన్‌లను ఫౌండేషన్ సభ్యులు చిత్తూరు రాఘవేంద్ర సమకూర్చినట్లు అధ్యక్షులు ఆనంద్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నడికుడి 14వ వార్డు సభ్యులు షేక్ షరీఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, కె.మరియదాసు, విక్రం, బషీర్, నాగేశ్వరరావు, జె.శ్రీను, ఎం.రాము, జె.వీరస్వామి, కె.నవజ్యోతి పాల్గొన్నారు.

మంచి అభిప్రాయం ఏర్పడడానికి చేతిరాత దోహదం

ప్రజాశక్తి - యడ్లపాడు : విద్యార్థిపై మంచి అభిప్రాయం ఏర్పడడానికి, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి చేతిరాత దోహదం చేస్తుందని లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ గ్రహీత జిన్ను మాస్టారు అన్నారు. చేతిరాతపై యడ్లపాడు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోపూరి రామారావు (పిఆర్) విజ్ఞాన కేంద్రంలో మూడ్రోజులపాటు నిర్వహించిన శిక్షణ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా 110 మంది విద్యార్థులు శిక్షణ పొందగా శిక్షణ అనంతరం నిర్వహించిన పోటీల్లో అమృతవర్షిణి, కార్తీక, ధర్మతేజ, పూజ స్వాతీ విజేతలుగా నిలిచారు. వీరికి జిన్ను మాస్టారు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన్ను పిఆర్ విజ్ఞాన కేంద్రం సభ్యులు ఎన్.కాళిదాసు, యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు కె.వాసు, కె.రాంబ్రహ్మం ఉపాధ్యాయులు షేక్ మీరావలి, విజయ్, నాగరాజు, రమాదేవి సన్మానించారు.



జిన్ను మాస్టారును సత్కరిస్తున్న సభ్యులు

ఉపాధి హామీని పరిరక్షించుకుందాం

29న కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిరండి : వ్యకాస

ప్రజాశక్తి - నాదెండ్ల

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం కలెక్టరేట్ వద్ద 29న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సాతులూరులో ఉపాధి హామీ పని ప్రదేశాలను ఆయన గురువారం సందర్శించి కూలీలతో మాట్లాడారు. వ్యవసాయ కూలీలకు పనుల్లేని సమయాల్లో ఊతంగా నిలుస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, బడ్జెట్లో నిధుల కోత అందులో భాగమని చెప్పారు. పొమ్మనకుండా పొగబెట్టినట్లుగా నేషనల్ మొబైల్ మోనిరింగ్ సిస్టం పేరుతో అనేక కఠిన నిబంధనలు పెట్టిందని, వివిధ రకాల అలవెన్స్‌లు రద్దు చేశారని తెలిపారు. పే స్లిప్‌లు సరిగా ఇవ్వడం లేదని, కూలి ఎంత పడుతుందో కూడా అర్థం కావడం లేదని అన్నారు. వ్యవసాయంలో పని దినాలు తగ్గిన నేపథ్యంలో కుటుంబానికి ఏడాదికి 200 పనిదినాలు కల్పించి రూ.600 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై కలెక్టరేట్ వద్ద 29న నిర్వహించే ధర్నాలో కూలీలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని చెన్నాయపాలెంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సిఐటియు నాయకులు సందర్శించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎండలు విపరీతంగా ఉంటుంటే ఉదయం 6 గంటల నుండి 11 వరకు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం కోసం, బయోమెట్రిక్ పడటం లేదని పేరుతో కూలీలలను గంటల తరబడి ఉంచుతున్నారని విమర్శించారు. తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించడం లేదని, పనిముట్ల మరమ్మతులకు డబ్బులివ్వడం లేదని అన్నారు. కనీస కూలి రూ.310 ఇవ్వాలని చట్టంలో ఉన్నా అది అమలు కావడం లేదని, రూ.200 లోపే ఇస్తున్నారని చెప్పారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీని విస్తరించాలని కోరారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌తో రద్దయిన జాబ్‌కార్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై కలెక్టరేట్ వద్ద 29న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూలీలు ఎ.శ్రీను, జి.వెంకటేశ్వర్లు, జె.శివయ్య, నాగరాజు, అరుణ, కోటేశ్వరి, వెంకాయమ్మ, రామాంజలి, ప్రభావతి, లావణ్య, శ్రీదేవి పాల్గొన్నారు.



పిడుగురాళ్ల మండలం చెన్నాయపాలెంలో కూలీలతో మాట్లాడుతున్న టి.శ్రీనివాసరావు



ఎత్తిపోతల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

ఎత్తిపోతలకు మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి-నకరికల్లు

తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న చేజర్లకు సాగర్ నీటితో బేతంరాజు చెరువును నింపేందుకు ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3.47 కోట్లు కేటాయించిందని, ఇది పూర్తయితే ఏడాదంతా తాగునీటితోపాటు 197 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ బి.సాంబశివరెడ్డి, జి.నాగభూషణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.రాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.4 కోట్లు విడుదల

ప్రజాశక్తి - రెంటచింతల : వివిధ గ్రామాల్లో పనులకు రూ.4 కోట్లు విడుదలైనట్లు పంచాయతీరాజ్ ఏఈ పి.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. ఉపాధి హామీ కింద రూ.2 కోట్లు, మైనింగ్ నిధులు రూ.2 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. మిట్టగుడిపాడు, పాల్వాయిగేటు గ్రామాల్లో సచివాలయాలకు, ఇతర గ్రామాల్లో ఆర్‌బికెలు, పాల కేంద్రాలు, రెంటచింతలలో సిసి రోడ్లకు నిధులు మంజూరైనట్లు చెప్పారు.

హామీలను విస్మరించి జీతం రికవరీలు

సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన : విఆర్‌ఎల సంఘం

ప్రజాశక్తి - అమరావతి

ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన సందర్భంలో ఇచ్చిన హామీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారని, విఆర్‌ఎల సమస్యలను పట్టించుకోవడం లేదని విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగీసాహెబ్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సిఐటియు కార్యాలయంలో సంఘం మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి మండల అధ్యక్షులు కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన వారంలో విఆర్‌ఎల జీతాలన్ని రూ.15 వేలకు పెంచుతామన్నారని, ప్రమోషన్లు కల్పిస్తామని, వారసత్వం కొనసాగిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వీటిల్లో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని విమర్శించారు. పైగా పోరాటాల ద్వారా సాధించుకున్న డిఎకు కోతపెడుతున్నారని, ఒక్కో విఆర్‌ఎ నుండి రూ.19500 రికవరి పెడుతున్నారని మండిపడ్డారు. ఖాళీలను భర్తీ చేయకుండా పని భారం మోపుతున్నారన్నారు. తెలంగాణలో విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేస్తున్నారని, 55 ఏళ్లు దాటితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నారని అన్నారు. విఆర్‌ఎల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు సూరిబాబు, కోటేశ్వరరావు, రాజు, గణేష్, సువర్ణ, రజియా, ప్రేమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బందగీసాహెబ్

పాలనలో మంచిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి



యడ్లపాడులో వాలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి రజిని

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో వాలంటీర్ల బాధ్యత ఎంతో గొప్పదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మండల కేంద్రంమైన యడ్లపాడులోని టిటిడి కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎంపికైన వాలంటీర్లకు పురస్కారాలను మంత్రి ప్రదానం చేసి అభినందించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు పురస్కారాల ప్రదానోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమరావతి

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అసలైన వారధులుగా వాలంటీర్లు పని చేస్తున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఎంపిపి ఎం.హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఒకరికి సేవా వజ్ర, ఐదుగురికి సేవా రత్న, 280 మందికి సేవా మిత్ర అవార్డులు ఎమ్మెల్యే ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 338 మంది వాలంటీర్లు పనిచేస్తుండగా వీరిలో 286 మందికి రూ.29.30 లక్షలను పురస్కారాల ద్వారా అందించామని చెప్పారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను ప్రతిఇంటికీ చేర్చడంలో, పథకాల అమలులో వాలంటీర్ల కృషి మరువలేనిదన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న మంచిని ప్రతి ఇంటిలోనూ వాలంటీర్లు వివరించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ హష్మి, ఇ.సాంబిరెడ్డి, లక్ష్మీనరసింహారావు, ఎం.శ్రీనివాసరావు, ఎ.శివనాగలక్ష్మి శ్రీనివాసరెడ్డి, బి.హనుమంతరావు పి.రాజేశ్వరి, ఎం.పావని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పొడపాడుకు చెందిన వాలంటీర్ వెలతోటి చినబాబుకు సేవా వజ్ర కింద రూ.30 వేలు, మరో ఐదుగురికి సేవా రత్న కింద రూ.20 వేలు, 194 మందికి సేవా మిత్ర పురస్కారం ద్వారా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20.70 లక్షలను ఎమ్మెల్యే అందించారు. సుమారు 25 రకాల పథకాలకు కేవలం వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచారని, సిఎం ఆలోచనను వాలంటీర్లు ఆచరణలో పెడుతున్నారని వాలంటీర్లను అభినందించారు.



అమరావతిలో వాలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

పాతికేళ్లుగా నివాసముంటున్నారు

ప్రభుత్వం జోక్యం చేసుకుని నిరుపేదల సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

రెండు దశాబ్ధాలకు పైగా నివాసాలు ఏర్పాటు చేసుకుని 450కుటుంబాల నిరుపేదలు నివసిస్తున్న నివాస స్థలాన్ని 15రోజుల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తే ఎక్కడికి వెళతారని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. బుధవారం రాత్రి పెదకాకాని లోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న పేదలతో విస్తృత సమావేశం రాబర్ట్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు 25 ఏళ్లుగా ఇక్కడ నివాసముంటున్నామని, చిన్నా, చితక పనులు చేసుకుంటు జీవనం గడుపుతున్నామని ఈ సమయంలో ఎండోమెంట్ అధికారులు తమను 15రోజుల్లో ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చారని, ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వై నేతాజీ మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా ఎన్టీఆర్ కాలనీలో పేదలు ఇల్లు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారని ఆ ప్రాంతంలో వీధిలైట్లు, రోడ్లు లాంటి మాలిక వసతులు ప్రభుత్వాలు కల్పించాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఎండోమెంట్ ల్యాండ్‌లో నివాసముంటున్న పేదలు పర్మినెంట్ నిర్మాణాలు చేసుకున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ఎండోమెంట్ వారితో మాట్లాడి ప్రభుత్వమే మరొకచోట ఎండోమెంట్ కింద భూమి కొని ఎండోమెంట్‌కి ఆ భూమి బదలాయించి ఎండోమెంట్ వారితో క్లియరెన్స్ తీసుకొని, ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న పేదలకు పట్టాలిచ్చి సమస్యను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేదలకు స్థలాలు పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ ప్రభుత్వం ఈ సమస్యను కూడా సున్నితంగా పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, స్థానికులు శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వై నేతాజీ

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పోస్టల్ సూపరింటెండెంట్ ఆఫీసు ఎదుట పెన్షనర్లు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ సమన్వయ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్(ఎన్‌సిసిపిఎ), జాతీయ పోస్టల్, ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్(ఎఐపిఆర్‌పిఎ) పిలుపు మేరకు గురువారం గుంటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.కోటేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఉద్యోగులకు ఎనిమిదవ వేతన సవరణ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. 2020 జనవరి నుంచి నిలుపుదల చేసిన కరువు భత్యం బకాయిలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సిఫార్సుల మేరకు 65, 70, 75 సంవత్సరాల వయస్సు వారికి 5 శాతం అదనపు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అలాగే ఫిక్స్ మెడికల్ అలవెన్స్‌ను రూ.3వేలకు పెంచాలని, సిజిహెచ్ఎస్ వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని అన్నారు. 15 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు ఇచ్చే కమ్యుటేషన్‌ను 12 సంవత్సరాలకే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ప్రయాణం చేసే సీనియర్ సిటిజన్లకు రాయితీని పునరుద్ధరించాలని, సర్వీసు సంఘాల మాదిరిగా పెన్షన్ అసోసియేషన్‌కు కూడా గుర్తింపు ఇవ్వాలని అన్నారు. ధర్నాలో గుంటూరు డివిజన్ పెన్షన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.మోహనరావు, బి.రామారావు, రాష్ట్ర సంఘం కోశాధికారి సిహెచ్.హనుమంతరావు తదితరులు ప్రసంగించారు.



ధర్నాలో పాల్గొన్న పెన్షనర్లు

నేడు పంపిణీ చేసేది ఇళ్లపట్టాలా... అర్హత పత్రాలా..?

ప్రజాశక్తి-తాడేపల్లి :రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున నేడు చేపట్టిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం లో లబ్దిదారులకు ఇచ్చేది పట్టాలా... అర్హతా పత్రాలా అనే సందేహం కలుగుతుంది. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన బిఫారం నమూనా ప్రస్తుతం ఇవ్వడంలేదు. సిఎం జగన్, మాజీ సిఎం వైఎస్ బొమ్మలతో పాటు మొత్తం ఆరు పేజీలు ఇంటి పట్టా పేరుతో నేడు పంపిణీ చేస్తున్నారు. తహశీల్దార్, ఇతర ప్రభుత్వ అధికారుల సంతకాలు మాత్రం పత్రాలపై ఉన్నాయి. రైల్వే స్థలాల్లో ఉన్న వారికి కూడా పట్టాలు నేడు పంపిణీ చేస్తున్నారని ముగ్గురోడ్డులో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అయితే అక్కడున్న వారికి ఇప్పటిదాకా ఎటువంటి సమాచారం రాలేదని చెబుతున్నారు. రాజధానిలో ఇళ్లస్థలాల సమస్య ఒకపక్క కోర్టులో ఉంది. కోర్టు నిబంధనలకు లోబడి మూడో వ్యక్తి లబ్దిదారుడికి అధికారం ఉంటుందని ఇటీవల తీర్పు వెలువరించింది.



మాట్లాడుతున్న చిలకా విజయ్

పేదల రక్షణను గాలికొదిలేసిన ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్

ప్రజాశక్తి - తుళ్లూరు :రాజధానిలో పేదల జపం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారి రక్షణను గాలికొదిలేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ విమర్శించారు. గురువారం తుళ్లూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆర్5 జోన్‌లో నేడు పంపిణీ చేయనున్న సెంటు స్థలాల్లో లేఔట్లు, జంగిల్ క్లియరెన్స్ పనులు చేస్తున్న కార్మికులకు సరైన రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతోనే కృష్ణాయపాలెలో టెంటు కూలీ కార్మికులు గాయాలపాలయ్యారన్నారు. డ్యూటీ చేయడానికి ప్రకాశం జిల్లా నుండి వచ్చిన కానిస్టేబుల్ పవన్ కుమార్ పాముకాటుకు గురై మృత్యువాత పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ చర్యలు చేపట్టినట్టైయితే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవని విజయ్ తెలిపారు.



ఇళ్లస్థలాల పంపిణీ రాజకీయ స్టంట్

టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని ప్రాంతంలో 50 వేల మందికి ఇళ్లస్థలాలు పంపిణీ ఒక రాజకీయ స్టంట్ అని జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. గుంటూరులో గురువారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. ఇళ్లస్థలాల పేరుతో అమరావతి రాజధానిని సర్వనాశనం చేయడానికే ఆర్5 జోన్‌లో ఇళ్లస్థలాలను పంపిణి చేస్తున్నారని అన్నారు. సిఆర్‌డిఎ మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. రాజధానిని మురికివాడలా చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు. రాజధానిలో ఉన్న ప్లాన్ ప్రకారం పేదలకు రెండున్నర సెంట్లు స్థలం ఇవ్వాలని ఆర్-3 జోన్‌లో ఇందుకోసం 2500 ఎకరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆర్ -3 జోన్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టి పేదలకు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. తుళ్ళూరులో నిన్న జరిగిన ఘటనలో ఒక పోలీస్ అధికారి మహిళలను అసభ్యంగా మాట్లాడం చూస్తే సిగ్గేస్తుం దన్నారు. పోలీస్ అధికారులు ఇలా ప్రవర్తించడం సబబు కాదని అధికారంలోకి రాగానే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో కంచర్ల శివరామయ్య, దామచర్ల శ్రీనివాసరావు, నూతలపాటి రామారావు, నాయుడు ఓంకార్, పుట్టి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



వెంకటపాలెంలో అసైన్డ్ రైతుల నిరసన

సిఎం సారూ..మాకు న్యాయం చేయండి

వెంకటపాలెంలో అసైన్డ్ రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం వెంకటపాలెంలో అసైన్డ్ రైతులు గురువారం నిరసన తెలిపారు.పేదలకు సెంటు స్థలం పంపిణీకి మా గ్రామానికి (వెంకటపాలెం) వస్తున్న సిఎం జగన్ మోహన్ రెడ్డి లంక అసైన్డ్ రైతులకు కౌలు చెల్లించి న్యాయం చేయాలని వేడుకున్నారు. గ్రామంలోని మూడుబొమ్మల సెంటర్‌లో బ్యానర్ ప్రదర్శిస్తూ కౌలు చెల్లించాలని నినాదాలు చేశారు. రాజధానిలో భూమి లేని పేదలకు ఫించన్ ను రూ. 2,500 ల నుంచి రూ 5 వేలకు పెంపు, పట్టా భూములతో సమాన ప్యాకేజీ హామీలను అమలుచేయాలని కోరారు. శుక్రవారం గ్రామంలో జరిగే సిఎం సభలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్‌లో కౌలు విషయమై వినతి పత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన అసైన్డ్ రైతులు పాల్గొన్నారు.

హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగిన (కారు, జీప్) డ్రైవర్లకు త్వరలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆర్టీసి గుంటూరు-2 డిపో మేనేజర్ ఎస్.కె.అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ డ్రైవింగ్ స్కూల్‌లో ఇప్పటివరకు 10 బ్యాచ్‌లు శిక్షణ పూర్తి చేసుకున్నాయని, 11వ బ్యాచ్ అతి త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఒక్కొక్క బ్యాచ్‌కు 16 సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. ఈశిక్షణలో ప్రతిరోజు ఒక గంట వాహనం యొక్క వివిధ భాగాల గురించి, వాటి పనితీరు గురించి, వివిధ రకాల రోడ్డు, రోడ్లపైన ఉండే పెయింటింగ్ మార్కుల గురించి, రోడ్ల ప్రక్కన ఉండే సైన్ బోర్డులు, రోడ్ల ప్రక్కన ఉండే సిగ్నల్ బోర్డుల గురించి సవివరంగా తెలియజేయటం జరుగుతుందన్నారు. అలాగే ప్రతిరోజూ ప్రాక్టికల్‌గా ప్రతి ఒక్కరిచేత పదిహేను కిలోమీటర్లు బస్సును నడిపించటం జరుగుతుందని, వీడియో విజువల్స్ ద్వారా ప్రమాదాలు జరిగే తీరును తెలియజేయటం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డులో ఎటువంటి భయం లేకుండా నడపటానికి కొండవీడు ఘాట్ రోడ్డులో, కోటప్పకొండ ఘాట్ రోడ్డులో డ్రైవర్లతో స్వయంగా నడిపించటం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి అయ్యాక ఫారమ్-5, ఫారం5ఎ సర్టిఫికెట్లు జారీ చేస్తామని, తద్వారా అభ్యర్థి ఆర్‌టిఎ నిర్వహించే టెస్ట్‌లో పాల్గొని లైసెన్స్ పొందవచ్చన్నారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, ఇతర వివరాలకు 8897371003, 7382894585 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కార్యదర్శులు సమయపాలన పాటించాలి

నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు

వార్డు సచివాలయ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ, పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు స్పష్టం చేశారు. గురువారం బుడంపాడులోని 195 వార్డు సచివాలయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మేయర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత సచివాలయ కార్యదర్శులు, వార్డు వాలంటీర్ల హాజరు పట్టీని, మూమెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని, ప్రతి కార్యదర్శి కార్యాలయ సమయంలో విధుల్లో ఉండాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం, ప్రజలకు జవాబుదారితనంపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలుంటాయన్నారు. వాలంటీర్లు వారంలో మూడు రోజులు తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలని అడ్మిన్ కార్యదర్శిని ఆదేశించారు. పర్యటనలో స్థానిక కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గవాసు, ఈ.ఈ కొండారెడ్డి, డి.ఈ.ఈ కళ్యాణ్ రావు, ఎ.ఈ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రైతులు, మహిళలపై

ఖాకీల కర్కశత్వానికి ఖండన

ప్రజాశక్తి - గుంటూరు

రాజధాని తుళ్లూరు దీక్షా శిబిరంలో బుధవారం రైతుల నిరసనను అడ్డుకున్న పోలీసులు రైతులు, మహిళలపట్ల అమానవీయంగా వ్యవహరించారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరసన తెలపడం పౌరుల ప్రాథమిక హక్కుఅన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా పోలీసులు మహిళల పట్ల దారుణంగా వ్యవహరించారన్నారు. పత్రికలే రాయలేని పరుష పదాలు అన్నారంటే ఎ స్థాయిలో పోలీసులు మహిళల పట్ల వ్యవహరించారో అర్థం చేసుకోవాలన్నారు. మహిళలందరూ ఈ సంఘటనను ఖండిచాలని కోరారు. రాజధాని కి భూములిచ్చిన మహిళల్ని తుళ్లూరు డిఎస్‌పి పోతురాజు అసభ్య పదజాలంతో విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి ఉదంతాలు పునారావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని భారతి కోరారు.



నివాళులర్పిస్తున్న నాయకులు, (ఇన్‌సెట్) శివయ్య (ఫైల్‌ఫొటో)

సిపిఎం అభిమాని దొంత శివయ్య కన్నుమూత

నివాళులర్పించిన సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు

నేడు కాజలో అంతిమయాత్ర

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ :మంగళగిరి మండలం ఖాజా గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు సిపిఎం అభిమాని దొంత శివయ్య (72) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శివయ్య కుటుంబం వారి తండ్రి నుంచి సిపిఎం అభిమానిగా ఉన్నారు. శివయ్య మృతికి పలువురు నివాళులు అర్పించారు. శివయ్య భౌతికకాపై సిపిఎం జెండాను కప్పి నాయకులు నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భీమిరెడ్డి కోటేశ్వరి, రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మ ప్రసాద్ రెడ్డి, ఆళ్ల సాంబిరెడ్డి, ఈదా ప్రతాపరెడ్డి ఈదా మాధవరెడ్డి, కారుమూరు మాధవరెడ్డి దోసపాటి నరసింహారావు తదితరులు న్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కాజ సుందరయ్య నగర్‌లో అంతిమయాత్ర ప్రారంభిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యుద్ఘాతంలో న్యాయవాది దుర్మరణం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



సత్తెనపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది బుర్రి బాలయ్య (40) విద్యుద్ఘాతంలో గురువారం మృతి చెందారు. స్నేహితుని ఇంట్లో శుభాకార్యం నిమిత్తం ఫ్లెక్స్ బ్యానర్ ఫ్రేమ్‌ను ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఫ్రేమ్‌ను డాబా పైకి లాగుతున్నారు. ఫ్రేమ్‌కు హైటెంక్షన్ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేశారు.



12వ రోజుకు పిఎస్‌వికె మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (పిఎస్‌వికె) ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రం 12వ రోజు కొనసాగింది. గురువారం మజ్జిగను పిఎస్‌వికె కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు, మంజుల వాణి దంపతులు సమకూర్చి పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎ.వెంకట్ నారాయణ, జి.రజని, పి.వీరేశం, జె.రాజకుమార్, ఎం.ఆకాష్, పి.సాంబశివరావు పాల్గొన్నారు.



అమృత్ సరోవర్ వాటర్ ట్యాంకుల పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని అమృత్ సరోవర్ వాటర్ ట్యాంకులను ఏపీడీ ఈపూరి బూసిరెడ్డి గురువారం పరిశీలించారు. కొండాయపాలెం, వనికుంట, దుష్మాన్‌పేట తండాల్లోని నీటి కుంటలను అమృత్ సరోవర్ వాటర్ ట్యాంకులుగా అధికారులు ఎంపిక చేశారు. అయితే వాటిలో నీటినిల్వ సామర్థ్యం పెంచేలా చేయాల్సిన అభివృద్ధి పనులపై ఉపాధి హామీ అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఎంపిడిఒ ఎ.ఉషాకిరణ్, ఎపిఒ లక్ష్మణరావు పాల్గొన్నారు.



విత్తన దుకాణాలలో తనిఖీలు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని విత్తన దుకాణాల్లో వ్యవసాయ శాఖాధికారులు గురువారం తనిఖీల చేపట్టారు. ఎడిఎ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మాచర్ల వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో విత్తన కొరత లేదన్నారు. నచ్చిన డీలర్ వద్ద నుండి రైతులు విత్తనాలను కొనుగోలు చేయొచ్చని చెప్పారు. సమస్యలుంటే వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని సూచించారు.

నిబంధనలు మీరే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-నరసరావుపేట



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి

లింగ నిర్ధారణ చట్టవ్యతిరేకమైన చర్యని, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఒ) డాక్టర్ జి.శోభారాణి హెచ్చరించారు. జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం స్థానిక జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కమిటీ చైర్పర్సన్ అయిన డిఎంహెచ్ఒ మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఒక స్కానింగ్ సెంటర్‌కు అనుమతివ్వగా గతంలోనే ఉన్న ఆరు సెంటర్ల లైసెన్సులు రెన్యువల్ చేశామని, 3 సెంటర్లు మార్పునకు నమోదు చేసుకున్నాయని వివరించారు. వీటిని పరిశీలించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు ఇస్తామన్నారు. లింగ నిర్ధారణ చట్టం-1994ను సమర్థవంతంగా అమలు చేయాలని, అతిక్రమించినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 151 ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రులకు లింగ నిర్ధారణ చట్టం కింద అనుమతలిచ్చినట్లు తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.వసంతకిరణ్, డి.శివకుమారి, కమిటీ నోడల్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డిసిహెచ్ఎస్ డాక్టర్ బివి రంగారావు, డాక్టర్ జి.గిరిరాజు, డాక్టర్ ఎ.శోభారాణి, కె.సాంబశివరావు, ఖాజావలి పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల ప్రదర్శన

తాగునీటి కోసం ధర్నా - కమిషనర్ కారును అడ్డుకుని నిలదీసిన అజాద్‌నగర్ వాసులు

ప్రజాశక్తి - వినుకొండ



ఖాళీ బిందెలతో ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్తున్న మహిళలు

పైపు లైను అందుబాటులో లేని శివారు కాలనీ ప్రజలకు, అజాద్ నగర్ కాలనీవాసులకు తాగునీటిని సరఫరా చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలతో ప్రదర్శన, అనంతరం కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ 2006 నుండి అజాద్ నగర్ కాలనీలో నివసిస్తున్న పేదలకు గత ప్రభుత్వాలు నీరు సరఫరా చేసినా 2020 నుండి వైసిపి ప్రభుత్వం నిలిపేసిందని చెప్పారు. నీటి కోసం అల్లాడుతున్నామని స్థానికులు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని మండిపడ్డారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రోడ్లపై చలివేంద్రాల వద్ద ఫొటోలతో ప్రచారం చేసుకుంటున్న వారికి పేదల ప్రాంతాలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. నీటి సరఫరాను ఎందుకు నిలిపేశారన్నారు. ఇదిలా ఉండగా ఆందోళన సందర్భంలో కార్యాలయంలోనే ఉన్న కమిషనర్ బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. నీటిపై సమాధానం ఇచ్చి కదలాలని నిలదీశారు. ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పడంతో ఆయనకు వినతిపత్రం ఇచ్చి ఆందోళన విరమించారు. నాలుగు రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకుంటే మళ్లీ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి యు.రాము, నాయకులు పి.లాల్‌ఖాన్, పి.వెంకటేశ్వర్లు, కిషోర్, పవన్ కుమార్, సాగర్‌బాబు, మస్తాన్, మల్లికార్జున పాల్గొన్నారు.

పథకాలతో మళ్లీ అధికారంలోకి తథ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నరసరావుపేట



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, నాగిరెడ్డి

కుల, మత ప్రాంత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైసిపి మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందంటూ, అధికారంలోకి వస్తామంటూ టిడిపి కలలు కంటోందని ఎద్దేవ చేశారు. కరోనా సమయంలోనూ సమర్థవంతంగా పనిచేశామని, కరోనాని ఎదుర్కోవడంలో రాష్ట్రం రెండో స్థానంలో నిలిచినట్లు సర్వేలు చెప్పాయని అన్నారు. టిడిపి హయాంలో 39 లక్షల మందికి నెలకు రూ.400 కోట్ల పింఛన్లు ఇస్తే ప్రస్తుతం 62.50 లక్షల మందికి నెలకు రూ1800 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. ఎంవిఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ వైసిపి హయాంలో వ్యవసాయ రంగంలో ఎపి జిడిపి 35 శాతంగా ఉందన్నారు. ఈ నాలుగేళ్లలో కరువు మండలాలు కూడా లేవన్నారు. వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం రాకుండా రూ.1700 కోట్లతో నూతన ట్రాన్స్‌ఫార్మాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉద్యాన పంటలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసి ఉద్యాన రైతులు ఆర్థిక పురోగతి సాధించారని అన్నారు. ఇదిలా ఉండగా తొలుత మండలంలోని అరవపల్లిలో సాగవుతున్న డ్రాగన్ పంటను నాగిరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ ఎస్ఎ హనీఫ్, రొంపిచర్ల ఎంపిపి జి.బాలనాగమ్మ, వెంకట్రావు, జెడ్‌పిటిసి పి.ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ పెద్దింటమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు హాజరవగా అమరావతి రాధా రంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో కోలాట భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏర్పాట్లను ఉపసర్పంచ్ నిమ్మ విజయసాగర్‌బాబు, ఆలయ కమిటీ ఛైర్మన్ ఆకుల వాసు పర్యవేక్షించారు.



నాగార్జునకొండను సందర్శించిన తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునకొండను తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని గురువారం కుటుంబ సమేతంగా సందర్శించారు. కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్ధుని శిలా ఫలకాలను, రాతి పనిముట్లు, మాన్యుమెంట్స్ ఉన్న సింహాశవిహార్, మహాస్తూపం, అశ్వమేథ యాగశాల, స్నానఘట్టం తిలకించారు. ఇక్కడి విశేషాలను గైడ్ సత్యనారాయణ వివరించారు. ఆమె వెంట నల్గొండ జిల్లా న్యాయమూర్తి నాగరాజు, అధికారులు ఉన్నారు.

వచ్చే నెల నుండి ఐరిస్ ద్వారా రేషన్ సరుకులు

ప్రజాశక్తి - రెంటచింతల

రేషన్ సరుకులు తీసుకునే క్రమంలో ఈపోస్ యంత్రంలో పలువురికి వేలిముద్రలు పడని దృష్ట్యా వచ్చేనెల నుండి ఐరిస్ యంత్రాలను ప్రవేశపెడుతున్నట్లు తహశీల్దార్ కె.పుల్లారావు గురువారం తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరికరాలు అందుబాటులోకి రావడం వలన ప్రతి ఒక్కరికి రేషన్ అందుతుందని, వేలిముద్రలు పడనివారు కనుపాపలను నమోదు చేసి రేషన్ సరుకులు తీసుకోవచ్చని చెప్పారు. ఈ పరికరాన్ని ప్రతి ఎమ్‌డియు ఆపరేటర్‌కూ అందిస్తామన్నారు. సమావేశంలో ఆర్ఐ కాంతారావు, రాజారావు, విఆర్ఒ రామకృష్ణ పాల్గొన్నారు.



డ్వాక్రా సంఘాల ఆవస్యకతపై ర్యాలీ

ప్రజాశక్తి-దాచేపల్లి

డ్వాక్రా సంఘాల ఆవస్యకతనపై మండల కేంద్రమైన దాచేపల్లిలో గురువారం ప్రదర్శన నిర్వహించారు. ఎంపిఎం జయరాం మాట్లాడుతూ పొదుపు సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. డ్వాక్రా సంఘాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిసిలు సీతారామయ్య, బత్రు నాయక్, సుజాత, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వంతేలేసుకుని మరమ్మతులకు ఎసరు

ప్రజాశక్తి-దాచేపల్లి

మండలంలోని కేసనపల్లి రైల్వే గేటు వద్ద రహదారి గుంతలమయై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి-కారంపూడి రహదారి మధ్యలో ఉన్న రైల్వే గేటు సమీపంలో మైనింగ్ క్వారీలు కూడా ఉండడంతో నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. అయితే రహదారి మరమ్మతులపై రైల్వే, ఆర్ అండ్ బి అధికారులు తమ పరిధి కాదంటే తమ పరిధి కాదంటూ మరమ్మతులను విస్మరిస్తున్నారు.





చెక్ అందజేస్తున్న ఎమ్మెల్సీ హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే తదితరులు

క్షతగాత్రులకు ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మంగళగిరి

సీఆర్డీఏ పరిధి నిడమర్రు ఆర్-5 జోన్ లేఅవుట్ అభివృద్ధి పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఇటీవల గాయపడి నగరంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రు లను గురువారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ మురు గుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలు పరామర్శించారు. ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ నలుగురికి ఒక్కొక్కరికీ రూ.25 వేలను, తీవ్రంగా గాయపడిన ఒకరికి రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని తన వంతుగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ప్రమాద ఘటన జరిగిన సమయంలో తాను విదేశీ పర్యటనలో ఉన్నానని, ఈ నేపథ్యంలో ఎయిమ్స్ ఆసు పత్రిలో చికిత్స పొందున్న ఐదుగురి కార్మికులను పరామర్శించినట్లు చెప్పారు. చికిత్స పొందుతున్న కార్మి కులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎయిమ్స్ సూపరింటెండెంట్ కు సూచించి నటు, చికిత్స పొందుతున్న వారిని వారం రోజుల్లో డిశ్చార్జి చేయనున్నట్లు చెప్పారు.



ప్రభాకర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ప్రభాకర్

ప్రజాశక్తి-తెనాలి

వైసిపి సీనియర్ నాయ కులు మన్నవ ప్రభాకర్ ఇరి గేషన్ డెవలప్‌మెంట్ కార్పో రేషన్ డైరెక్టర్‌గా నియమితు లయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆయన మర్యాదపూర్వకంగా గురువారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఇప్పటికే ప్రభాకర్ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా కూడా పనిచేస్తున్నారన్నారు. డైరెక్టర్‌గా నియామకంపై ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయ కులు కాకి దేవ సహాయం, శానంపూడి రఘురామిరెడ్డి, షేక్ బాలా, కె.ముక్తేశ్వంరావు, కఠారి హరీష్, మొఘల్ రహ్మత్‌భేగ్ పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాల్లో ఉత్సాహంగా విద్యార్థులు

ప్రజాశక్తి-పెదనందిపాడు



చిత్రలేఖనం పేపర్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతగానో దోహద పడతాయని ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి వారిలో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని కలిగించేందుకు వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహిస్తుండటం అభి నందనీయమన్నారు. జూన్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు నీతి కథలు, నీతి పద్యాలు, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు రోజున విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు గ్రంథాలయ నిర్వాహకురాలు పి. సుభాషిణి తెలిపారు.

బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపి బ్రిజ్ భూషణ్‌చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని పిఒడబ్ల్యూ, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు, ఎఐకెఎంఎస్ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రైల్వేస్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు.

ధర్నాలో పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.విష్ణు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.కృష్ణ మాట్లాడుతూ నెల రోజులుగా ఢిల్లీలో రెజ్లర్లు చేస్తున్న పోరాటం న్యాయమైందని, మైనర్ రెజ్లర్లను సైతం బ్రిజ్ భూషణ్‌సింగ్ వేధింపులకు గురి చేశాడని తెలిపారు. 2023 జనవరిలో బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని మహిళా రెజ్లర్లు ఆందోళన చేస్తే మేరీ కోమ్ కన్వీనర్‌గా 7 గురితో విచారణ కమిటీ వేశారని, అయితే ఆ రిపోర్ట్‌ను చెత్త బుట్టలో పడేశారని అన్నారు. నాలుగు నెలలు గడి చినా న్యాయం అందక మళ్ళీ ఏప్రిల్ 22 నుండి నిర వధిక ధర్నా చేస్తున్నారన్నారు. నెల రోజులుగా మహిళా రెజ్లర్లు పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టి నట్టు కూడా లేదని, భేటీ బచావో, భేటీ పడావో అంటూ ఊదరగొడుతున్న పాలకులకు మహిళా రెజ్లర్ల ఆందోళన కనబడలేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గంధం శ్రీను, సాయి వరప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కార్మికులు, సంఘాల నాయకులు

త్రీడీ టెక్నాలజీతో ఎన్టీఆర్ విగ్రహాలు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ అంతర్జాతీయ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు సారథ్యంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 3డి విగ్రహాలు రూపుదిద్దుకుంటున్నాయి. స్థానిక వహాబ్ రోడ్ లోని సూర్య శిల్ప శాలలో సిద్ధమైన ఎన్టీఆర్ విగ్రహాలను గురువారం శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, కాటూరి రవి చంద్ర, కాటూరి శ్రీహర్ష ప్రదర్శించారు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ముగింపు వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అతిథులకు వీటిని బహుకరించాలని ఆ పార్టీ శ్రేణులు కోరిన మీదట ఎన్టీఆర్ విగ్రహాలు తయారు చేస్తున్నట్లు చెప్పారు. ప్రముఖంగా రాష్ట్రంలోని నరసరావుపేట, తెలంగాణలోని బాన్సువాడ ప్రాంతం నుంచి ఈ విగ్రహాల తయారీకి ఆర్డర్లు ఉన్నట్టు చెప్పారు. ఇతర దేశాలకు కూడా ఈ విగ్రహాలు పంప నున్నట్లు వెల్లడించారు. రెండున్నర అంగుళాల నుంచి మూడు అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాలను తయారు చేస్తున్నట్లు వివరించారు. ప్రదర్శనను టిడిపి నాయకులు వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం తిలకించారు.



సూర్య శిల్పశాలలో సిద్ధమైన ఎన్టీఆర్ విగ్రహాలు

ఇప్టా ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గురువారం ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్(ఇప్టా) ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక గాంధీనగర్‌లోని బొల్లిముంత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజానాట్యమండలి తెనాలి అధ్యక్షులు బెల్లంకొండ వెంకట్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ 1943 మే 25న ఇప్టా ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భావం నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా నాటకాలు, జానపద కళారూపాల ద్వారా ప్రదర్శనలిస్తూ ప్రజా చైతన్యం కోసం పాటుపడుతోందన్నారు. ప్రముఖులు కెఎ అబ్బాస్, పృథ్వీరాజ్ కపూర్, కేపి అజ్మీ, బలరామ్ సహాని, సలీల్ చౌదరి లు ఇప్టా కోసం వారి జీవితాలను అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఇస్కస్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రీకాంత్, టిఎంజే మోహనరావు, బి.శివశ్రీనివాసరావు, శ్రీదేవి, రత్నకుమారి, సంధ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొల్లిముంత కృష్ణ

మద్యానికి బానిస కావొద్దు

ప్రజాశక్తి-తాడేపల్లి

యువకులు మద్యానికి, మాదకద్రవ్యాలకు బానిస కావొద్దని నవజీవన్ బాలభవన్ కోఆర్డినేటర్ జి.శేఖం బాబు కోరారు. గురువారం పెనుమాక చిగురు ఆశ్రమంలో మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియో గంపై వర్కుషాపు నిర్వహించారు. సైకాలజిస్టు జి. అనూష మాట్లాడుతూ సిగరెట్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దురలవాట్లను దూరంగా ఉంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల దాంపత్య జీవితంలో ఇబ్బందులతో పాటు ఒంటరితనం, మానసిక ఒత్తిడి వంటి సమ స్యలను గురవుతారన్నారు. మత్తుకు బానిసైన వారిని కూడా డీఅడిషన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసకురావచ్చన్నారు.

మాదాల రంగారావుకు నివాళి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ప్రజా కళాకారుడు, విప్లవ సినీ నటుడు నిర్మాత, దర్శకుడు,రెడ్ స్టార్ కామ్రేడ్ మాదాల. రంగారావు తెలుగు సినీ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. మాదాల రంగారావు 75వ జయంతి సందర్భంగా పొన్నూరు సిపిఐ కార్యాలయం వద్ద సభ ఏర్పాటు చేశారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని, ఆ తర్వాత అనేక మంది ఎర్ర జెండాను వెండితెరపై చూపించారని అన్నారు. .కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు జంపని గోవింద రాజు అధ్యక్షత వహించారు. గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, కళాకారులు చారి, సురేష్ నాగేశ్వరరావు శ్రీను,వలి, సుభానీ,సుధీర్, అచ్చయ్య, రత్న బాబు పాల్గొన్నారు.





మైనార్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన పల్నాడు ఎస్ పి

ప్రజాశక్తి-మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. ఇక్బల్ అహమ్మద్ ఖాన్ ను గురువారం పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర రెడ్డి మర్యాదపూర్వకంగా మంగళగిరిలో కలిశారు. కమిషన్ చక్కగా పని చేస్తోందని ప్రశంసించారు. మరింత విస్తృత సేవలను పల్నాడు ప్రజలకు అందించాలని కోరారు. పల్నాడులో మైనారిటిల విషయాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీను కమిషన్ చైర్మన్ దుశ్శాలు వాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ వీసీ జాషువ డానియెల్, సభ్యులు జితేందర్ జిత్ సింగ్, సయ్యద్ హిదయ తుల్లా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనాటిరీస్ కమిషన్ సెక్రటరి శ్రీనివాసులు పాల్గొన్నారు



కార్మికుడికి వెల్డింగ్ మిషన్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లిరూరల్

ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి గ్రామానికి చెందిన వెల్డింగ్ వర్క్ కార్మికుడు కంచర్ల కోటేశ్వరరావు కు గురువారం టిడిపి నాయకులు వెల్డింగ్ మిషన్ ను అందజేశారు. ఫ్యాబ్రికేషన్స్ వర్క్స్ చేస్తూ జీవనం సాగిస్తున్న కంచర్ల కోటేశ్వరరావు సొంతగా వర్క్ చేయడానికి వెల్డింగ్ మిషన్ లేకపోవడంతో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు తనకు ఆర్థిక సహాయం కావాలని అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. స్పందించిన నారా లోకేష్ టిడిపి నాయకుల ద్వారా వెల్డింగ్ కార్మికుడు కోటేశ్వరరావుకు వెల్డింగ్ మిషన్ అందజేశారు. టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ కాసింఖాన్, టిడిపి గ్రామ అధ్యక్షులు షేక్ నాగుల్, తెలుగు మహిళా తాడేపల్లి మండల ఉపాధ్యక్షు రాలు సొంటి కళ్యాణి, తెలుగు యువత మంగళగిరి నియో జకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం బాబు, కంచర్ల రత్నబాబు, లలియా నాయక్, సత్యనారాయణ, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికతో సత్కరిస్తున్న ఎన్టీఆర్ ఉత్సవ కమిటీ సభ్యులు

రచయిత్రి రత్నరాణికు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ మాటల రచయిత బుర్రా సాయి మాధవ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో గురువారం ఎన్టీఆర్ నటించిన గజదొంగ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. శతాబ్ది ఉత్సవాల్లో రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కళాకారిణి, గాయని, రచయత్రి మోదుకూరి రత్నరాణి ను పార్టీ నాయకులు కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ కోయ సుబ్బారావు, సోమవరపు నాగేశ్వరరావు, తాడిపోయిన హరిప్రసాద్, కాకుమాను కనక రాంబాబు, శాఖమూరి చిన్న, కోనేరు కుటుంబరావు, మోదుకూరి గురుదేవ్ తదితరులు ఎన్టీఆర్ జ్ఞాపికను అందించి సత్కరించారు.

ఆర్‌టిఇ అడ్మిషన్లకు 28వ తేదీ ఆఖరు

ప్రజాశక్తి-గుంటూరు : ఉచిత నిర్బంధ విద్యాక్కు చట్టం-2009, సెక్షన్ (1)(సి)ని ప్రకారం ఉచిత నిర్బంధ విద్యలో భాగంగా 2023-24 విద్యాసంవత్సరానికి ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశాలకు సంబంధించి రెండో విడతలో 487 మంది విద్యార్థులకు 1వ తరగతిలో కల్పించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను **www.deogntblogspot.com** లో ఉంచినట్లు చెప్పారు. కావున వివిధ పాఠశాలలకు కేటాయించబడిన విద్యార్థులు ఆయా పాఠశాలల్లో చేరేందుకు ఈనెల 28 చివరి తేదీ అని, కావున పాఠశాలల యాజమాన్యాలు తమకు కేటాయించిన విద్యార్థులను చేర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు : ఎడిఎ



పార్సిల్ ఆఫీసులు తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రజాశక్తి - వినుకొండ : ఎమ్మార్పీ ధరలకు మించి అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని ఎడిఎ బోయపాటి రవిబాబు హెచ్చరించారు. వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల అధీకృత డీలర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎడిఎ మాట్లాడుతు మిర్చి ప్రీమియం రకాలు డినోవ సీడ్స్ వారి క్లాసిక్, సింజెంటా వారి 2043, సెమినిస్‌వారి 2222, భైరవి కంపెనీ, జీనిక్స్ 2626 రకాల సీడ్స్‌ను ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువక అమ్మినట్లు ఫిర్యాదు వస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. శావల్యాపురం, ఈపూరు ఎఒ రామారావు మాట్లాడుతు డీలర్లు రైతులకు విత్తనాలు విక్రయించినపుడు పూర్తి వివరాలతో బిల్స్ ఇవ్వాలన్నారు. మండలంలోని ట్రాన్స్‌పోర్టు ను చేసిన తనిఖీల్లో బొల్లాపల్లి మండలంలో సాయితేజ సీడ్స్‌కి సబంధించిన 927 మిర్చి విహెచ్ 10 గ్రాములు ప్యాకెట్లు రూ.48వేలు, చిల్లీ శాంభవి సీడ్స్‌కి చెందినవి 200 పది గ్రాముల ప్యాకెట్లు రూ.40వేలు, సరైన పత్రాలు లేనందున స్టాక్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనధికారికంగా, ఎక్కువ ధరలకు, ఎక్కువ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే రైతులు, ప్రజలు ఈక్రింది నంబర్లుకు ఎడిఎ బి రవిబాబు 83310 56959, వినుకొండ మండల వ్యవసాయ అధికారి కే.అంజిరెడ్డి.83310 56960. ఈపూరు,శావల్యాపురం మండల వ్యసాయాధికారి ఆర్ .రామారావు 83310 56962, మరియు బొల్లాపల్లి, నూజెండ్ల ఎడిఎ ఎ అంకారవు8331056963 తెలియజేయాలని కోరారు.

రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తాం

జిజిహెచ్ నూతన సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు తగిన శ్రద్ధతో చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటామని నూతన సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సూపరింటెండెంట్ గా గురువారం బాధ్యతలు స్వేకరించిన తరువాత విలేకరులతో మాట్లాడారు. క్యాజువాలిటిలో అత్యవసర సేవలపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్యాజువాలిటిలో రెండో ఆపరేషన్ దియేటర్‌ను ఏర్పాటుపై దృష్టిసారిస్తామన్నారు. సిఎంఒ స్పెషలిటీ వైద్యులు క్యాజువాలిటికి వచ్చే రోగులను వెంటనే చూసేవిధంగా చర్యలు తీసుకుంటాం.ఐసియులో వెంటిలేటర్ సౌకర్యలను అందుబాటులోకి తీసుకు వస్తామని, ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ తరహాలో చికిత్సలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారి ద్వారా రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. డాక్టర్ కిరణ్ కుమార్ ను సివిల్ సర్జన్ ఆర్ ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, ఏ డి నాగేశ్వరావు, ఏ ఓ శ్రీనివాస్, అసోసియేషన్ నేతలు జ్యోతి బాబు, డి సాంబశివరావు, గాబ్రీయల్, తదితరులు అభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ ఎంఎల్ఎ ముస్తఫా ను డాక్టర్ కిరణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచాన్ని అందచేశారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

నిందితుల నుంచి 600 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - తెనాలి : వ్యసనాలకు అలవాటుపడి గంజాయి సేవిస్తూ, దానినే వ్యాపారంగా మలుచుకున్న ఇరువురు నిందితులను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సిఐ సి హెచ్ వెంకటేశ్వర్లు గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో నందివెలుగు కూడలిలో సిఐ కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో బుధవారం సాయంత్రం నిఘాపెట్టారు. కఠెవరం గ్రామానికి చెందిన ఆళ్ళ దామోదర రెడ్డి, దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన యేమినేని లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ కు చెందిన నవీన్ అలియాస్ పుష్ప విశాఖ ప్రాంతం నుంచి పెద్దమొత్తంలో గంజాయి కొనుగోలు చేసి విద్యార్థులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో అతనికి దామోదర రెడ్డి పరిచయమయ్యారు. పుష్పవద్ద గంజాయి కొనుగోలు చేసి దామోదర్ రెడ్డి విక్రయిస్తున్నాడు. ఈలోగా లక్ష్మీనారాయణ కూడా దామోదర్ రెడ్డితో జత కలిశాడు. బుధవారం సాయంత్రం గంజాయి కొనుగోలు చేసేందుకు నందివెలుగు కూడలికి లక్ష్మీనారాయణ రాగా అదే సమయంలో అక్కడికి దామోదర్ రెడ్డి రావటంతో అక్కడే మాటువేసి ఉన్న పోలీసులు ఇరువురిని అరెస్ట్ చేశారు. గంజాయిని నిందితులు 50 గ్రాములు, 100 గ్రాములు పొటాలుగా ప్యాకెట్లు చేసి బహిరంగ మార్కెట్లో రూ.250, రూ.500 చొప్పున విక్రయిస్తున్నారు. ఇరువురిని అరెస్ట్ చేయగా పుష్ప పరారీలో ఉన్నాడని త్వరలోనే అతన్ని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. సమావేశంలో సిబ్బంది చలమేశ్వరరావు, మణికుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

తెలంగాణ ఎంసెట్‌లో ఎపి విద్యార్థుల ప్రతిభ

నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

తెలంగాణ ఎంసెట్‌లో గుంటూరు జిల్లా నారాయణ విద్యార్థులు అఖండ విజయాలను సాధించారని అకడమిక్ ఇన్‌ఛార్జి తార్నాక చంద్రశేఖర్ తెలియజేశారు. గురువారం ఆయా విద్యార్థులను స్థానిక చంద్రమౌళీ నగర్‌లోని మెడికల్ అకాడమీ కార్యాలయంలో తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసరెడ్డి, కోర్‌డీన్ వీరగంధం శ్రీనివాసరావు, డీన్లు వలభరావు, కోటేశ్వరరావు అభినందించారు. బైపిసి అగ్రికల్చర్ విభాగంలో జి.అలేఖ్యదేవి 54వ ర్యాంకు, వై.వెంకటసాయిశ్రీ 101వ ర్యాంకు, కె.జ్యోతిక 157వ ర్యాంకు, హర్షవర్ధన్‌రెడ్డి 169వ ర్యాంకు, కె.వెంకటేశ్వర్లు 279వ ర్యాంకు, సాయి హేమాన్విత 297వ ర్యాంకు, నస్రీన్ 548వ ర్యాంకు, ధనుశ్రీ 371, మహాలక్ష్మీ 482, లక్ష్మీప్రసన్న 548, కీర్తి వర్షిత 800వ ర్యాంకు, దీపక్ మణిశంకర్ 811, రుష్మిత 901, నాగచైతన్య 987 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఎంపిసి విభాగంలో వెయ్యిలోపు 7 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న తార్నాక చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి తదితరులు



ఎం నాగ శ్రీ ఆదిత్య (55)



కుప్పిరెడ్డి ధృతిశ్రీ (85)



కె శ్రీ అభినవ్ (104)



డి సౌదామిని (114)



బి లోకేష్ రెడ్డి (118)



కె వత్సల (121)



ఎన్ సాత్విక (141)

శ్రీచైతన్య విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-గుంటూరు

తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని సంస్థ ఎగ్జిక్యూటివ్ ఏజిఎం దుర్గాప్రసాద్ తెలియజేశారు. గుంటూరు విద్యార్థులు మద్ది నాగశ్రీఆదిత్య 55వ ర్యాంకు, కుప్పిరెడ్డి ధృతిశ్రీ 85వ ర్యాంకు, కెంగరశ్రీ అభినవ్ 104వ ర్యాంకు, దొడ్డా సౌదామని 114వ ర్యాంకు, బొల్లా లోకేష్‌రెడ్డి 118వ ర్యాంకు, కనిశెట్టి వత్సల 121వ ర్యాంకు, దుగ్గిరాల విపిఆర్‌సాయి మోహిత్ 130వ ర్యాంకు, నుతక్కి సాత్విక 141వ ర్యాంకు, ఫైజా హుస్సేన్ షేక్ 257వ ర్యాంకు, సానికొమ్ము సాయి జాహ్నవి 262వ ర్యాంకు, వి.షణ్ముఖ శివసాయి 269వ ర్యాంకు, ఈపూరి సాయివంశీకృష్ణారెడ్డి 280వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో వెయ్యిలోపు 93 ర్యాంకులు, రెండువేలలోపు 136 ర్యాంకు, ఐదువేలలోపు 338 ర్యాంకులు , పదివేల లోపు 703 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ర్యాంకర్లను దుర్గాప్రసాద్, డీన్ కిషోర్, చంద్రశేఖర్, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు అభినందించారు.

క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో

విజ్ఞాన్‌కు డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్

ప్రజాశక్తి-గుంటూరు

లండన్‌లోని క్యూఎస్ ఇంటెలిజెన్స్ యూనిట్ ప్రతిష్టాత్మకంగా ప్రకటించే క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ లభించిందని యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. గురువారం వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీకు క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌ను ఇవ్వటానికి టీచింగ్ అండ్ లెర్నింగ్, ఫ్యాకల్టీ క్వాలిటీ, ఎంప్లాయబిలిటీ, డైవర్సిటీ అండ్ యాక్సిసిబిలిటీ, ఫెసిలిటీస్, సోషల్ రెస్పాన్సిబిలిటీ, గవర్నెన్స్ అండ్ స్ట్రక్చర్, రీసెర్చ్, అకడమిక్ డెవలప్‌మెంట్ వంటి 9 అంశాలను పరిగణనలోకి తీసుకుంటారన్నారు. ఆయా విభాగాల్లో విజ్ఞాన్స్‌కు 6 విభాగాల్లో ప్లాటినమ్ రేటింగ్, 2 విభాగాల్లో గోల్డ్ రేటింగ్, 1 విభాగంలో డైమండ్ రేటింగ్ సాధించి 90 శాతం స్కోరుతో డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించినట్లు చెప్పారు. అకడమిక్ రెపుటేషన్, ఎంప్లాయర్ రెపుటేషన్, విద్యార్థుల నిష్పత్తికి తగ్గట్లుగా అధ్యాపకులు, స్కూపస్ జర్నల్స్‌లో పరిశోధన పేపర్లు ప్రచురించటం, అధ్యాపకుల సైటేషన్లు ఎక్కువగా ఉండటం, తదితర అంశాల ఆధారంగా ఉత్తమ రేటింగ్ అక్రిడిటేషన్ లభించిందని చెప్పారు. క్యూఎస్ ఐ-గేజ్ డైమండ్ రేటింగ్ అక్రిడిటేషన్ సాధించడానికి కషి చేసిన యూనివర్సిటీలోని ఐక్యూఏసీ బందాన్ని విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, వీసీ, విభాగాల డీన్లు అభినందించారు.



అక్రిడిటేషన్ ధృవపత్రాన్ని చూపిస్తున్న విజ్ఞాన్ వైస్ చైర్మన్ తదితరులు

నేడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా

మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పట్టణంలోని మదర్ థెరిసా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో నాగోతు శౌరయ్య సౌజన్యంతో నిర్వహించే ఈ మెగా వైద్య శిబిరాన్ని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ తడవర్తి శ్రీవిద్య, డాక్టర్ యనమల అనిత, డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ కూకుట్ల బ్రహ్మయ్య, డాక్టర్ గౌతమ్, డాక్టర్ లోకేష్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నరేంద్ర రెడ్డి వారి పరిధిలోని వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. కావున వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న పట్టణ పరిసర గ్రామాల ప్రజానీకమంతా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనల కోరారు.

ఎన్‌టిఆర్ ఐలాండ్‌ను ఆధునీకరించండి

కార్పొరేషన్ ఎదుట టిడిపి ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న ఎన్‌టిఆర్ ఐలాండ్‌ను ఆధునీకరించాలని కోరుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు గురువారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఐలాండ్‌లను ఆధునీకరిస్తున్న అధికారులు ఎన్‌టిఆర్ ఐలాండ్‌పై వివక్ష ప్రదర్శించడం తగదని టిడిపి తూర్పు ఇన్‌ఛార్జి నశీర్ అహ్మద్ అన్నారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు నిర్వహిస్తున్న తరుణంలో ఆయన విగ్రహంకు ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. ఎన్టీఆర్ ఐలాండ్ ను కక్షపూరితంగా కావాలనే నగరపాలక సంస్థ మరమ్మతులు చేయనందుకు నిరసనగా ధర్నా చేపట్టామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి వెళుతున్న నాయకులను, కార్యకర్తలను పోలీస్ లు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ కు వ్యతిరేకంగా నినాదలు చేసుకుంటూ పోలీస్‌లను తోసుకొని కమిషనర్ ఛాంబర్ వద్దకు వెళ్లారు. కమిషనర్ లేకపోవడంతో అదనపు కమిషనర్, ఎస్ఇలకు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు అశోక్, సమత, భారతి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న నశీర్ అహ్మద్